# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

| | | |
|---|---|---|
| సంపుటము ౮. | 5 1921 | చందా సం॥ రు. 3 |
| సంచిక ౧౦. | కాకినాడ:—శనివారము, ౫, మార్చి, ౧౯౨౧. | విడిసంచిక అ ౧. |


## ఓమ్.

కృపానిధీ! నాహృదయమును పట్టి పీడించెడు అవిశ్వాసజాడ్య మెన్నడు తొలగిపోవును? నీప్రేమామృతము నెంత గ్రోలినను అవిశ్వాసమె! నీమధురాలాపముల నెన్ని విన్నను అవిశ్వాసమె! నీసాహాయ్యము నెంతపొందినను అవిశ్వాసమె! నీసౌందర్యము నెంత తిలకించినను అవిశ్వాసమె! నీమహిమాతిశయము నెంత గ్రహించినను అవిశ్వాశమె! నీ చీకొట్లు లెన్నితిన్నను అవిశ్వాసమె! నీశిక్షల నెన్ని అనుభవించినను అవిశ్వాసమె! ఎట్లు తీరును, నాయీఘోరమైన అవిశ్వాసము? కుదిరినట్లే కుదిరి యింతలో తిరిగి విశ్వాసము నాహృదయములోనుండి మటుమాయమగుచున్నది. నీయందు నిశ్చలవిశ్వాసము ఏర్పడుటకు నాకెన్ని సంవత్సరములు పట్టునో, ఎన్నియుగములు పుట్టునో తెలియరాకున్నది. దయాసింధూ! నిశ్చలవిశ్వాసమును అనుగ్రహించి నన్ను ధన్యుని జేయుము.

---

తలిదండ్రుల యెడలి ప్రేమవలెను, ఆహారపానీయములపయి కోరికవలెను, బాహ్యజగత్తుయొక్క పరిజ్ఞానమువలెను, మనుష్యుని కావశ్యకమగు సమస్త వస్తువుల జ్ఞానమువలెను, పరమాత్మయందలి విశ్వాసముగూడ మనుష్య హృదయమునుండి సహజముగనే యుద్భవించినది.

... ... ...

సత్యమువలన కలిగెడు స్వాతంత్ర్యముకంటె అమూల్యమైన స్వాతంత్ర్యము మరియేమున్నది? సత్యము నీమనస్సును ముక్తము గావించియున్నది. సత్యమును నీవిప్పుడు ఎక్కడ పొందినను పొందవచ్చును. జ్ఞానము నీకెచ్చటనుండి వచ్చినను స్వీకరింపదగినదే.

(ముజుంబారు)

---

## అర్ధవిరాగి—పూర్ణవిరాగి.

—:o:-:o-:—

స్వర్గరాజ్యమును బొందుమనని మానవుడు ముందు కొంతనష్టపడును; కాని యది లభించినపు డిక నష్టమేమి? ఒక్కదమ్మిడిని వదలివేయుట వాస్తవముగా త్యాగమగునా యనిప్రశ్న. అది త్యాగముగాదు. ఒక్క రూప్యమం దొక్క దమ్మిడి యెంత మాత్రము! బ్రహ్మమును బొందిన నిక నట్టిసంసారపిపాస యుండదు; కాన నపుడు సంసారవిసర్జనము త్యాగ మెట్లగును? మంచివస్త్రములు దొరకనంతవరకు ఛిన్నవస్త్రములు త్యజించుట త్యాగము; కాని, మంచివస్త్రములు దొరకిన నిక ఛిన్నవస్త్రముల విసర్జించుట త్యాగమేమి? గృహము సిద్ధమయ్యెను. మనోగృహము ధనముచే బరిపూర్ణమయ్యెను; అపుడు జంబాలమును త్యజించి, దానిని పరిష్కారము జేయుటలో నిక త్యాగమేమి? కావున విషయలాలసత్వమును వదలివేయుటంత గొప్పలోని దనుకొనకుము. నేను త్యాగముచేయుచున్నానని యనుకొనినన్నాళ్ళును, నీవర్ధవిరాగివే. నేను త్యాగము చేయుటలేదని యనుకొనినపుడు నీవుపూర్ణవిరాగివి.

(కేశవ చంద్రసేను.)

VIRESALINGAM THEISTIC LIBRARY
NO..............
RAJAHMUNDRY

# ఉపవాసము.

ఉపవాసము దేహజాడ్యముల నివారణము చేయుననికొందరి వైద్యులమతము. అలోపాతిక్ వైద్యునికి ఉపోషణము గిట్టదు. తిన్నగాని రోగముపోదని అతని ఉద్దేశము. గరిటెడు గంజైనను యిమడక బెళబెళ నెత్తుచున్నను ఏదో విధముగా ఆహారమును పోనిచ్చుటకు అతడు ప్రయత్నించును. వీలైతే నోటిగుండ అట్లు వీలుగాకపోతే మరొక ద్వారముగుండ అంతో యింతో ఆహారము పోనియ్యవలెనని అతడు పోరుపెట్టుచుండును. కాని ఆయుర్వేద వైద్యునిమతము దానికి ప్రత్యక్షవిరుద్ధము. "లంకణంపరమౌషధ"మని ఆ భిషజ్ఞుని అభిప్రాయము. "ఆహారాని కేమి తొందర, ఆకలి పుట్టనీ" అని ఆవైద్యు డనుచుండును. స్వాభావిక చికిత్సావాదులు కూడ ఉపవాసమే రోగికి సర్వోత్కృష్టమైన ఔషధమని చెప్పెదరు. ఏమందులు ప్రయోగించకుండగనే కేవలము ఉపవాస ప్రభావముచేతనే అజీర్తి, జ్వరము, దగ్గు మొదలయిన వ్యాధులు నివారణ మగునని వైద్యులుకొందరు తెలిసికొనుచున్నారు. వైద్యులమాట యెట్లున్నను మన దేశస్థులలో పల్లెరికు అట్టి అభిప్రాయ మున్న దన్న అతిశయోక్తి కానేరదు.

శరీరజాడ్యములను పోగొట్టునని నమ్మినంత గాఢముగా ప్రజలు ఉపవాసముచే మనోజాడ్యములుగూడ నివృత్తించునని నమ్ముచున్నట్లు కనబడదు. కాని మన పెద్దల కిట్టి విశ్వాసము దృఢముగా నున్నట్లు తోచుచున్నది. పక్షములో నొక దినమును ఉపోష్యదినముగా మన పూర్వులు విధించియుండిరి. ఏకాదశినాడు ఉపవసించుట హిందువులకు కర్తవ్యము, స్మార్తులలో కన్న మాధ్వులలో ఈనియమము ఎక్కువ శ్రద్ధతో చేయను అనుసరింపబడుచున్నది. ఈయేకాదశుల యందేగాక కార్తిక సోమవారములందును, శివరాత్రులందును ఉపవాసము జరుపునట్లు విధింపబడి యున్నది. ఇటి నియమము కేవలము హిందూమతస్థుల యందే యేర్పడినదిగాదు. అన్యమతావలంబకుల యందును గానవచ్చుచున్నది. క్రైస్తవులలో ముఖ్యముగా రోమను క్యాతలిక్కు సంప్రదాయమునందును, మహమ్మదీయులయందును ఈఉపవాస వ్రతము అవలంబింపబడుచున్నది. నానామతావలంబకులచే కొలదిగనో గొప్పగనో విధింపబడిన ఈఉపవాసనియమమునందు ఏమియైన అర్థము గలదా? లేక ఇది కేవలము వెఱ్ఱియా? ఆకలియున్ను లేకపోయినను దినమునకు నాలుగుమార్లు కడుపు నింపుటకు అలవాటుపడిన ఈదినములలో ఈఉపవాసదీక్ష మూఢత్వముగనో, వెఱ్ఱితనముగనో పరిగణింపబడుట ఆశ్చర్యము గాదు. ధనార్జనము తప్ప వేరొక పరమార్థము జీవితమునకు లేదని తలంచెడు ఐశ్వర్యకాములును, కడుపే కైలాసమని నమ్ము తిండిపోతులును, ఇహలోక సౌఖ్యముతప్ప అన్యసౌఖ్యమును ఎరుగజాలని భోగసక్తులును, దైవము నందుగాని ధర్మమునందుగాని విశ్వాసములేని నాస్తికులును ఉపవాస దీక్షను గేలిచేసిన చేయవచ్చును. కాని భగవంతుని యందును భగవత్ప్రీతికరమగు ధర్మ నిర్వహణమునందును విశ్వాసముగలవాడు, క్షణభంగురములయిన ఐహిక సుఖముల గాక శాశ్వతమయిన ఆముష్మికానందమును కాంక్షించువాడు. తుచ్ఛవాసనా ప్రేరితమైన దరదవిధముల పరుగులెత్తెడు మనస్సును ఈశ్వరాజ్ఞకు లోబడజేయు పాటుపడువాడు, ఎట్లు గేలిచేయగలడు? ఐహికభోగానుభవమే పరమ దైవతమై, బహుప్రయాసలబ్ధమైన సమస్త జ్ఞానమును తత్సాధనకై విచ్చలవిడిగా వినియోగింపబడుచున్న ఈనవనాగరకమునందు ఉపవాసాది నిష్ఠలును నియమములును సంపూర్ణముగా అడుగంటినవి. గాంధిమహాత్ముడు దేశశ్రేయస్సుకై ఉపవాస వ్రతమును సమస్త హిందూదేశమునకును అప్పుడప్పుడు విధించుచున్నాడు. విద్యావంతులు ఈనియమమునయొక్క రహస్యమునుగూర్చి చింతింపనారంభించిరి. ప్రయోజనము భిన్నమైనను ఉద్దేశమునందు మాత్రము పూర్వులకును ఈమహాత్మునికిని నెట్టి భేదమును లేదు. ఆత్మరక్షయే ఆత్మహారిశుద్ధ్యమే యీవ్రతముయొక్క లక్ష్యము. మనస్సు దేహాధీనమై విషయభోగముల నాశించుచుండును. మనస్సును శాసించినగాని ఆత్మవికాసము లభింపజాలదు. ఆత్మ వికసించి విజృంభించినగాని ధర్మాచరణము సాధ్యముగాదు. ధర్మము నిర్వహించినగాని బ్రహ్మానందలబ్ధి గానేరదు. శరీరము వంగనిదే స్వారాజ్యము సిద్ధింపదు. ఇట్లున్నపుడు "కడుపునిండ ఒక్కపూటైన తిండిదొరకక మాడుచున్న కోట్లకొలది పేదలకు మోక్షము కరతలామలకము కాబోలు" అని బుద్ధిమంతులు కొందరు పరిహసించవచ్చును. కాని పస్తున్నమాత్రము చేతనే ముక్తి లభించునని యెవ్వరును చెప్పుటలేదు. మనోవిజయమును నిమిత్తమై బుద్ధిపూర్వకముగా పూనిన యుపవాసదీక్షయే మోక్షసాధనముగాని తదితరము కాజాలదు. కుశంకలతో కాలముగడపుటకు వ్యవధిలేదు. అన్యోపాయములచే మనస్థైర్యము కలిగిన సంతోషమే. లేనిచో ఈమార్గమును అవలంబింపవలయును. మనో

చాంచల్యమును అణచుటకు ఇది తోడ్పడునేమో పరీక్షింపవలయును. మన కామోద్రేకమును, శమింపజేయుటకు, మన క్రోధావేశమును అణచివేయుటకు, మన ఈర్ష్యాసూయల ఖండించివేయుటకు, మన స్వార్థపరత్వమును సన్నగిల్లజేయుటకు ఈమహాసాధనము ఉపకరించునేమో చూడవలెను. మహాత్ములు స్వానుభవ పూర్వకముగా మనశ్శిక్షకయ్యది ఉత్తమోపాయమని యుద్ఘోషించిరి. నానాధర్మసాధకులీ సాధనముయొక్క అమోఘత్వమునకు సాక్ష్యమొసంగుచున్నారు. జీసను తన ధర్మ ప్రచారమునకు పూర్వము నలుబది దినములు అడవిలో పస్తుండెను. ఎంతోకాలము ఉపవసించిన తరువాతనే బుద్ధునికి జ్ఞానోదయమయ్యెను. నేటికిని సాధకులనేకులు ఈ సాధనమును అవలంబించుచున్నారు. శరీరజాడ్య నివారకమని ఆయుర్వేద వేత్తలచేతను, మనోజాడ్య నివారకమని ఆత్మవేత్తలచేతను నొక్కి వక్కాణింపబడిన యీ ఉపవాస నియమమును గూర్చి నవీన ధర్మసాధనాభిలాషులు యోచించి అవలంభించి, ధన్యులయ్యెదరు గాక !

సా॥ న॥

---

# వేదకాలమందు విద్యాలయములు.

———o:o:o———

ప్రాచీనకాలమున – వేదకాలమున విద్యాభ్యాసమునకు ప్రత్యేకముగ విద్యాలయముల నెలకొల్పు అలవాటంతగా లేదు. ఆకాలమున ప్రతికుటుంబమునకు నొక పెద్ద యుండెడి వాడుక గలదు. ఆయన కుటుంబమునకు సంబంధించిన హవ్యకవ్యములను జరుపుచు వృద్ధాప్యము సంభవించిన తదనంతరము తన కుమారునకు తాను నేర్చిన విద్యనంతయు గరపుట ఆచారమై యుండెడిది. కాని తరువాత మత సంబంధములగు కార్యముల సంఖ్య అపరిమితమైనది. శుభకార్యములలో చెప్పబడుచుండు మంత్రముల కర్థము సామాన్యులకు దెలియుట కష్టతరమైనది. అందువలన ఈకష్టముల నివారణముచేసి శుభకార్యముల యుద్దేశ్యములను అందు జరుపబడు కార్యవిధానమును సామాన్యులకు దెలియుటకు గాను వానప్రస్థాశ్రమమున నున్న విద్వద్వర్యులగు బ్రాహ్మణులు ప్రత్యేక విద్యాలయములను సంస్థాపింపసాగిరి. ఇవియే గాక విదేహ కాశి కురు పాంచాల మహారాజుల సంస్థానములలో గొప్పగొప్ప పండితుల యాజమాన్యమున మత ధర్మములు ప్రజలకు బోధింపబడుచుండెను. మత శాస్త్రములలో తర్ఫీదు చేయుటకు ఉన్నతవిద్యాలయము లనేకములు స్థాపింపబడినవి. ఈవిద్యాలయములలో విద్యార్థులకు వేదములు, ఇతిహాసములు, పురాణములు, వ్యాకరణము, పితృదేవ~~[illegible]~~జలకు సంబంధించిన చట్టములు గణిత శకునకాల తర్క నీతి శబ్దశాస్త్రములు, బ్రహ్మవిద్య, జ్యోతిష యుద్ధ రాజ్యాంగశాస్త్రములు మొదలగునవి బోధింపబడుచుండెను. ప్రప్రథమమున ఈవిద్యలన్నియు విద్యార్థులకు వానిదీక్ష గురువులచే బోధింపబడుచుండెను. ఈదీక్ష గురువులే మతరహస్యములను విద్యార్థులకు బోధించుచుండెడివారు. శిక్ష గురువులను మరొక తరగతి యుపాధ్యాయులు గలరు. వీరు విద్యార్థులకు మతవిషయములు తప్ప తక్కిన సామాన్యశాస్త్రములను బోధించెడివారు. శిక్ష ఛందవ్యాకరణ నిరుక్త కల్పజ్యోతిషాంగములను, బాలురకు బోధించుటకు ప్రత్యేక విద్యాలయములు సైతము ఆకాలమున గలవు. ప్రకృతి శాస్త్రములలో విద్యార్థులకు తర్ఫీదు చేయుటకు ప్రత్యేక శాస్త్ర విద్యాలయములు సైతము గలవు. తరువాత కొంత కాలమునకు మానవుల పలువిధములగు ధర్మములను బోధించుటకు గాను ప్రత్యేక న్యాయవిద్యాలయము లనేకములు నెలకొల్పబడినవి.

ప్రాచీనకాలమున నున్నతవిద్యను గరపుటకు దేశమున పలుచోట్ల పరిషత్తులు గలవు. ఇవి పాశ్చాత్య దేశములయందలి సాశ్రమ విశ్వవిద్యాలయముల వంటివి. ప్రప్రథమమున ఈపరిషత్తున అధ్యాపకులు ముగ్గురు మాత్రముండెడివారని మనుధర్మశాస్త్రమున నుదహరింపబడియున్నది. కాని తరువాత వీరి సంఖ్య ౨౧ కి హెచ్చింపబడిన దని రమేశచంద్ర దత్తుగారు తమ ప్రాచీన నాగరికత యను పుస్తకమున వ్రాసియున్నారు. ఈ ౨౧ గురు వేదాంత న్యాయ ధర్మశాస్త్రములలో నారితేరిన పండిత పుంగవులు. బౌద్ధ, పాశ్చాత్య విశ్వవిద్యాలయములవలె గాక ఈ పరిషత్తులు అరణ్యములలో నిర్వహింపబడు చుండెడివి. విద్యార్థులకీ పరిషత్తులలో నుచితముగా విద్య గరపబడుటయే గాక ఆ కాలపు రాజుల లక్ష్మీపుత్రుల సహాయము వలన భోజనమజ్జనాదులకు సైతమెట్టి ఇబ్బందియు లేకయుండెడిది. (ఆంధ్రపత్రిక.)

---

# బైబిలు—త్రాగుడు.

———:o:———

అబ్కారీ ఆదాయములో గత సంవత్సరము నిలువ రు 2, 57, 215 లు. వసూళ్లు రు 5, 31, 08, 591 లు. 1920 జూలై సరికి నిలువ రు 1, 67, 800 లు. మొత్తము రాబడిలో నూటికి 42 చిల్లర లైసెన్సులు కొట్లు అద్దెలు వగైరాలవల్ల వచ్చును. రాజధానిపైనుండి రాబడి రు 4, 72, 541 లు. ఎక్సైజును రివిన్యూ మనిషి 1కి రు 1—1—10 లనుండి రు 1—4—6 లకు హెచ్చింపబడును. మధుపానము తగ్గించుటకు చాలా యత్నములు చేయబడినట్లును, ఉత్సవము దినములలో కల్లు అంగళ్ళు మూయించివేసినట్లును శ్రీకాకుళము నందలి మధునిషేధక సంఘమువారి నివేదనము వలన రెండు అంగళ్లు మూయించివేయబడినటులను విశాఖపట్టణములోని "స్వాను లీగు" వారు తూర్పు కూడలిలోని "బేండ్ ఆఫ్ హూప్" వారు మంగుళూరు బేస్లమధ్య పనిచేయుచున్న మధునిషేధక సంఘమువారును వై. ఎం. సి. ఏ. వారును మధుపాన నిషేధమునకై చేసియుండిన యత్నములను గురించియు రిపోర్టు సూచించును.

త్రాగుడు దేశారిష్టకము. స్వస్థచిత్తులైన ప్రజలు గొప్ప కార్యములు చేయగలరు. అయితే తాగుబోతులు దేవుని రాజ్యములో ప్రవేశింపలేరని బైబిలు గ్రంథము చెప్పుచున్నది. కావున ప్రజలీ దుర్వ్యసనమునకు దూరులుగ నుండుట లాభకరము. (రవి.)

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, ౫, మార్చి, ౧౯౨౧.

# మత్తుపదార్థములు.

కల్లు, సారాయి, నల్లమందు, గంజాయి మొదలగు వస్తువులు మత్తుపదార్థములు. శరీరాయాసమును కనబడకుండ జేసికొనుటకు కొందరును, దేహవ్యాధిని సహించుకొనుటకు కొందరును, మత్తుపదార్థములను సేవించెదరు. మత్తులో నుండు కులాస చవిజూచిన వారు వానిని నిత్యము గైకొనకుండజాలరు. అవి క్రమము అలవాటు అయినతరువాత అపుడు దుర్లభము. కల్లు త్రాగువాడు దేశీయసారాయి త్రాగువాడగును. దేశీయసారాయి త్రాగువాడు విదేశీయ సారాయి త్రాగువాడగను మారిపోవును. మొదట త్రాగునది ఒక గ్లాసు. అది రెండు, మూడు, నాలుగు ఈవిధముగ పెరుగును. ప్రథమమున కొన్ని వేళలలోనె త్రాగవలెనని యేర్పాటు పెట్టుకొనబడినను, తరువాత ఒక వేళ వేళ లేక సదా సకలేతర ఆహారపానీయములు విడువబడియు అంతో యింతో సారాయియె సేవింపబడును. సారాయి విషయమున నెట్లో, అట్లె నల్లమందు, గంజాయి మొదలగు మత్తుపదార్థముల విషయమునను. ఆంగ్లవిద్యాధికులుగూడ పాశ్చాత్యుల సహవాస దోషము వలన సులభముగ సారాయములు వాడుటకు నేర్చుకొనిరి. మత్తుపదార్థముల మూలమున దొరతనమువారికి వచ్చు పన్నును పరిశీలించిన, వానివాడుక నానాటికి ఎట్లు పెరిగిపోవుచున్నదో తెలియగలదు.

ఒక్క చెన్నరాజధానియందె 1910-11 సంవత్సరములో 1,5,88,000 గ్యాలనుల సారాయి వాడబడెను; 1919-20సంవత్సరములో 1,9,89,000 గ్యాలనుల సారాయి వాడబడెను. 9 ఏండ్లలో 4,51,000 గ్యాలనులు ఎక్కువగా వాడబడెను. అనగా సంవత్సరమునకు 51,111 గ్యాలనుల చొప్పున వాడుక పెరిగెను. సారాయము వలన 1918-19 సం॥లో ఆదాయము 2,1,58,4195 రూపాయలు; 1919-20 సంవత్సరములో ఆదాయము 249,1,667 రూపాయలు. అనగా ఒక్క సంవత్సరములో 3,38,2475 రూపాయిలు హెచ్చెను. నల్లమందు, గంజాయి మొదలగు మత్తుపదార్థముల మూలమున వచ్చు ఆదాయము కూడ కలసి మొత్తము 532868,27 రూపాయలయ్యెను. మన రాజధానియందె సుమారు 5½ కోట్ల ఆదాయము. ఆబ్కారివలన యావత్తు హిందూదేశము మీద ఆదాయము 60 కోట్లు.

ఇంతగా పెరిగిపోవుచున్న యీయభ్యాసము మంచిదా, చెడ్డదా, దీనివలన లాభమా, నష్టమా, అని బాగుగ ఆలోచించుకొని మన కర్తవ్యమేదో నిర్ధారణ జేసికొనుట విధాయకము. మత్తు పదార్థములు, శరీరశ్రమను, వ్యాధిబాధను మరగుపరచునని రోగులు సామాన్యముగ సంతోషింతురు. శరీరమును అధికముగ ఆయాసపరచి వినాశమునొందింప కుండుటకు, వ్యాధిచే దేహము జీర్ణించి నశింపకుండ జేసికొనుటకు మనకు మొదటనే మన శరీరస్థితిని తెలుపు బాధను కానరాకుండ జేయుటచే మనకు కలుగబోవు ఫలమును గూర్చి వేరుగ జెప్పవలయునా? శరీరము సుఖముగానే యున్నట్లుండును. ఆయాసము, రోగము నానాటికి పెరిగి అకాలమృత్యువు ఆసన్నమగును. శరీరము తన స్థితిని తాను బాధ మూలమున చెప్పుకొనుచుండ, అది గమనించి ఆరోగ్యము బడయుటకై యత్నించుటకు మారు దానినె తెలియకుండ జేసికొనుట యేటి వివేకము యోచింపుడు. మత్తుపదార్థములు కూడ అవయవముల పటుత్వమును క్షీణింపజేయునవియె. శరీరస్థితిని మరగుపరచుచు, శరీర క్షయమునకు తామెకూడ తోడ్పడుచు నుండు మత్తుపదార్థములు శరీరమునకు మహాశత్రువు లనుటలో నతిశయోక్తి లేదు. వైద్యులెల్లరు ఏక కంఠ్యముగ మత్తు పదార్థములు పూర్ణముగ నిషేధించుట యావశ్యకమని ఘోషించుచున్నారు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అను ఆర్యోక్తి ననుసరించి ఏ ధర్మసాధనము చేయుటకైన మొదట శరీరమును కాపాడుకొనుటకు మనము యత్నింపవలెను. మత్తు పదార్థములు సేవించువానికి శరీరము మాత్రమె గాక, శరీరముతో పాటు గృహము, సంఘము, దేశము మొదలగున వన్నియు మరపునకు వచ్చును. ఇంటిలో పెండ్లాము బిడ్డలు, దేశములో తోడి జనులు మహాదారిద్ర్యమున మునింగి దురపిల్లుచుండినను వానికి చీమకుట్టినంతైన ఉండదు. నిషా, పిచ్చ

తప్ప అతనికి మరొకటి యుండదు. అతడు గృహకృత్యములు, దేశధర్మములు ఈశ్వరాదేశములు పాలించుటకు పూర్ణముగ అనర్హుడు. అతడు కుటుంబమునకు, దేశమునకు భారము. అతనిజన్మ వ్యర్థము. అట్టివారి సంఖ్య దినదినాభివృద్ధినొందుట మంచిదా చెడ్డదా, లాభమా నష్టమా. అను ప్రశ్నకు ప్రత్యుత్తరము సుస్పష్టము. మద్యపానమువలన, వృద్ధిలోనికి రావలసినవారెందరో వృద్ధిలోనికి వచ్చుటలేదు ; అభివృద్ధినొందినవారెందరో సర్వభ్రష్టు లగుచున్నారు. మత్తుపదార్థముల వాడుక యెంతహెచ్చిన అంతగ దేశ మెవ్విధమునను వర్ధిల్లుట కష్టము. ఒళ్ళు ఇల్లు దేశము గుల్ల చేయు ఈదురాచార పిశాచమును దేశమునుండి పూర్తిగ తరిమివేయుటె మన కర్తవ్యము.

మత్తుపదార్థములు నిషేధించుటకు సభలు చాలకాలమునుండి జరుగుచున్నవి. హిందువులు, క్రైస్తవులు, మహమ్మదీయులు మద్యపానము మహాపాపమని చాటుచున్నారు. కాని యింతవరకు దేశీయుల ప్రయత్నములు ఫలించుచున్నవి, నేడు ఏయుద్దేశముతోనైననేమి, మత్తుపదార్థములపై దండయాత్ర బయలుదేరినది. అక్రమచర్యలేవియు లేక యీయుద్యమము యావద్దేశమునను విస్తరింపవలయునని అభిలషించుచున్నాము. కొన్నిగ్రామములందు దప్పాటె జనులు కల్లు, సారాయి పూర్ణముగ బహిష్కరించెదమని ప్రతిజ్ఞగైకొనినటుల విని ఆహ్లాదపడుచున్నాము. అన్నిగ్రామములలో, అన్నిపట్టణములలో అవి అమ్ముదుకాణములు ఎప్పుడు మూయబడునా యని ఆతురత జెందుచున్నారము. సామాన్యజనులు తీసికొను శపథములు జూచియైన మద్యమునకు దాసులైన విద్యాధికులు తెలివి తెచ్చుకొందురు గాక యని గోరుచున్నాము. ఈశ్వరానుగ్రహమున దేశీయులెల్లరు మత్తుపదార్థములెల్ల సంపూర్ణముగ నిషేధించి తమను తమదేశమును తరింపజేసికొందురు గాక యని ప్రార్థించుచున్నాము.

---

వివాహ శాసనము:—

కులమతవిచక్షణలతో ప్రమేయమేమియు లేక భిన్నవర్ణములవారును, భిన్నమతస్థులును వివాహమాడుటకు అవకాశము కలిగించు వివాహశాసనము మనదేశములో నింతవరకును లేదు. బోసుగారు వెనుక అందునకు ప్రయత్నించిరి. కాని ప్రయత్నము విఫలమయ్యెను. 1872 సంవత్సరపు ౩ వ ఆక్టును సవరించి అందరికి నుపయోగపడునట్లుగ చేయుటకు అవసరమైనన్ని మార్పులు తెలుపుచు డాక్టరు ఎచ్. ఎస్. గౌరు గారు ఒకబిల్లును తెచ్చెదమని సామ్రాజ్యశాసన సభకు నివేదించిరి.

---

వెనుకబడిన వారికి ప్రోత్సాహము:—

కడచిన జూలై మాసమునుండి నిమ్నజాతుల బాలురనుండియు మహమ్మదీయ ఓఢ్ర బాలురనుండియు, బాలికలవద్దనుండియు పాఠశాలలో పూర్తిగా జీతము తీసికొనుచున్నారు. ప్రభుత్వోద్యోగివద్దనుండి వారు బీదలని సర్టిఫికెట్టున్నచో సగము జీతమే తీసికొనుచున్నారు. ఇక ముందట్టి సర్టిఫికెట్టుతో నవసరము లేకుండనే సగము జీతము తీసికొనుటకు విద్యాశాఖమంత్రి యనుమతించెననియు అనుమానముగున్న సందర్భములలో మాత్రము సర్టిఫికెట్టు కోరబడుననియు ప్రచురణ సంఘమువారు ప్రకటించుచున్నారు.

---

కీర్తిశేషులైన రసవిహారి ఘోషుగారు:—

సుప్రసిద్ధ వంగదేశస్థులును, మహావిద్వాంసులును, గొప్పన్యాయవాదులును అయిన సర్ రసవిహారి ఘోషుగారు గతమాసము ౨౮వ తేదిరాత్రి మృతినొందిరని వినుటకు మిగుల చింతిల్లుచున్నాము. వారిమరణమువలన దేశము ఒకగొప్ప విద్యాధికుని గోల్పోవుటయే గాదు, ఒకగొప్ప వితరణశీలుని గూడ పోగొట్టుకొనుట అయ్యెను. ప్రకృతిశాస్త్రశాఖల స్థాపించుటకయి కలకత్తా విశ్వవిద్యాలయమునకు వారిదివరకు ౨౦లక్షల రూప్యముల నిచ్చిరి. చనిపోవుటకు పూర్వము వారొక మరణశాసనము వ్రాసిరని తెలియవచ్చుచున్నది. న్యాయశాస్త్రము మొదలగు విషయములను గూర్చి గ్రామస్థులకు ఉపన్యాసము లేర్పరచుటకయి కలకత్తా విశ్వవిద్యాలయమునకు ౩½ లక్షలు, స్వగ్రామమందలి పాఠశాలకొరకు ఒకలక్ష యేబదివేలు, స్వగ్రామమందలి శివాలయమునకు యేబదివేలు, కొంతభూమి, కలకత్తా జాతీయవిద్యాపీఠమునకు మిగిలిన సొమ్మును వదలుచు మరణశాసనమూలముగ దానము చేసిరి. వారు తాము సంపాదించిన ధనము దేశమునకు ఇచ్చివేసిరి. దానకర్ణులు కూడ తిరిగి యుద్భవిల్లుచున్నారు భారతమాతకు సుదినములు రానున్నవనుట కొంతయు సందేహములేదు

---

# లోకసమాచారము.

## రష్యాదేశము.

స్త్రీల యొక్కయు శిశువుల యొక్కయు క్షేమాభివృద్ధుల పెంపొందించుటకు ఈక్రింది యేర్పాటులు రష్యాదేశములో గలవని తెలియుచున్నది.

౧. ౧౬ సం॥లకు లోబడిన వయస్సుగల ఏబిడ్డయు పనిచేయకూడదు. స్త్రీలకు, పురుషులకు పగలు పనిచేయు వేళలు సమానమె. కాని స్త్రీలు ౮ గంటలకు మించి పనిచేయగూడదు; రాత్రులందు, అపాయకరమగు పనులందు పనిచేయగూడదు. గృహకృత్యములు బాహ్యవృత్తులంత ముఖ్యములుగనె యెంచబడును. కుటుంబకార్యములు నిర్వహింపని స్త్రీలెల్లరు ఏ పారిశ్రామిక వ్యాపారము నందో, ఏ యుద్యోగము నందో, ఏ సాంఘికసేవ యందో చేరి తప్పక పాటుపడవలెను.

౨. పాఠశాలలోనె శిశువులందరకు భోజనము పెట్టబడును. పెద్దవారు తినుటకు పూర్వమె పిల్లలు తినవలెను.

3. పరస్పరాంగీకారము ననుసరించి వివాహములు జరగును. వివాహవిచ్ఛేదమునకు స్త్రీ పురుషు లిరువురకు సమానహక్కులు గలవు. తత్సంబంధములగు విచారణలు సలుపు న్యాయసభలందు స్త్రీలుకూడ నుండవలెను.

౪. ప్రసవమునకు పూర్వము నాలుగు వారములు, తరువాత నాలుగు వారములు స్త్రీలు పనిచేయకూడదు. ఆకాలమునందు వారికి పూర్తి జీత మీయబడును.

౫. తన భార్యవలన కన్న బిడ్డల విషయమునెట్లో అట్లె యితరులవలన కన్న బిడ్డల విషయమునను పోషణాది విధికృత్యముల కెల్లను పురుషుడు బాధ్యుడు.

౬. వివాహము చేసికొనువారు వివాహ సమయమునకు కొంత వయస్సు తప్పక పూర్తిచేసి యుండవలెను. అది స్త్రీలకును పురుషులకును ఒకటియె.

---

## గుంటూరు జాతీయవిద్యాపీఠపరీక్షలు.

గుంటూరు జాతీయ విద్యాపీఠము తరపున ఆంధ్రదేశమందలి ప్రభుత్వసహాయమును బొందుచున్న పాఠశాలలోనుండి, చాలించుకొన్న విద్యార్థుల ఉపయోగార్థము ఈసంవత్సరము మార్చి నెల చివరవారమునందు ప్రారంభింపబడి స్కూలుఫైనల్, ఇంటర్మిడియేట్, బి. ఏ. పరీక్షలు జరుపబడును. పరీక్షకు రావలచుకొన్నవారు ౧. తాను ఈసంవత్సరం ఏపాఠశాలనుండి చాలించుకొన్నది. ౨. ఏయేవిషయములందు పరీక్షకు రావలచుకొని యున్నది. 3. పూర్తిపేరు, చిరునామా ౪. తను కేపట్టణమునకు పరీక్షకై రాగలిగియుండునది, తెలియజేయుచు, స్కూలుఫైనలు క్లాసుకు రు ౫-౦-౧న్ను, ఇంటర్మిడియేట్ క్లాసుకు రు ౮-౦-౦న్ను. ఇంటర్మిడియేట్లోని యేయొక్కభాగమునకైన రు ౫-౦-౦న్ను, బియే తరగతికు రు ౧౨-౦-౦న్ను, బియేలో ఏఒక్కభాగమునకైన రు ౬-౦-౦న్ను, పరీక్షరుసుమును, మనియార్డరు చేయుచు మార్చి ౧౫వ తేదీలోగా ఈక్రింద సంతకము చేసినవారికి దరఖాస్తులను పంపుకొనవలసినది. అప్పటిలోగా మనియార్డరుగాని దరఖాస్తుగాని చేరనియెడల అట్టివారిపేరు నమోదుచేసికొనబడదు. ౫గురికంటె ఎక్కువమంది విద్యార్థులు ఏపట్టణమును కోరుకొనిన అది యొక పరీక్షాస్థలముగా నిర్ణయింపబడును. దాదాపుగా మార్చి ౨౦ తేదినాటికి అట్లు నిర్ణయింపబడిన పరీక్షాస్థానముల జాబితాయును పరీక్షలు జరుగు తేదీలును తెలుగు పత్రికలయందు ప్రకటింపబడును. మార్చి ౧వ తేది సుమారున ప్రధాన పరీక్షాధికారుల నామములు ప్రకటింపబడును. అని కొండ వెంకటప్పయ్య పంతులుగారు ప్రచురించుచున్నారు.

---

## ప్రార్థనవలన వ్యాధి నివారణము.

ఫిబ్రవరి ౨౧ వ తేది నుండి లక్నోనగరమందు క్రైస్తవమత ప్రచారకులు ప్రార్థనల మూలమున వ్యాధులను నయముచేయుటకు మొదలిడిరి. జీసస్ క్రీస్తు ప్రార్థనతో రోగములు నివారణ చేయుచుండెడివాడు. ఆమహాశ్శక్తిని పునరుద్ధరించుటకు ప్రయత్నము జరగుచున్నది. ఇందునకు గడంగిన ప్రముఖుడు హిక్సనుగారు. ప్రార్థనచేత, ఒకనికి జ్వరము తత్క్షణముపోయినది; చాలకాలమునుండి జబ్బువలన మంచము పట్టినవాడొకడు వెంటనే లేచి నడచెను; ఒక పిచ్చివానికి పిచ్చి పోయినది. వికలాంగులు, రోగులు అనేకులు ప్రార్థనాలయమునకు వెళ్లుచున్నారు.

---

## కాకినాడ సభ.

యాకబు హసానుసేటు, మాధవన్ నాయరు, గోపాలమీనన్, మహద్దీన్ కోయాలగార్లను కళికోట జిల్లామేజస్ట్రేటు ఖయిదులో నుంచినందులకై ఫిబ్రవరి ౨౩ తేదిన కాకినాడలో హిందూ మహమ్మదీయులు దుకాణములు కట్టివేసి టౌనుహాలు ఆవరణములో జి. కామేశ్వరరావుగారి యాజమాన్యమున గొప్ప సభ జరపి తమ సంతోషము వెలిబుచ్చిరి. సభకు సుమారు ౮ వేలమంది వచ్చిరి.

---

## గాంధి శరణాలయము.

రాజమహేంద్రవరములో బీదల కొరకు శరణాలయము స్థాపించుటకు మునిసిపలు సంఘమువారు నిశ్చయించుకొని మండలాధికారి నామము దాని పేరునకు చేర్చవలయునని కోరిరి. నాని వారు అల్పసంఖ్యాకులై యగుటవలన, అది గాంధి మహాత్ముని పేరిటనే పిలువబడవలెనని గత నెల ౧౯ వ తేదిన తీర్మానించిరి.

---

## విశాఖపట్టణ హార్బరు.

విశాఖపట్టణము వద్ద హార్బరు నిర్మించుటకై పని ప్రారంభమయినది. భూమిని స్వాధీనము చేసికొనుట మొదలగు కార్యము లెల్ల చూచుటకు ఒక డిప్యూటి కలెక్టరు నియోగింపబడెను.

---

## గాంధి మొ॥ వారి ఆగమనము.

అఖిలభారత సభోప సంఘమునకు సంబంధించిన కార్యనిర్వాహక సంఘమువారు, మహాత్మా గాంధి మొదలగువారు, బెజవాడలో సమావేశమగుదురని మొదట ప్రకటింపబడెను. అట్లు జరగుటకు వీలు లేకపోయెను. కాని ఆసమావేశమె ఈనెల 3౦ వ తేదిన బెజవాడలో జరగునని తంతి వచ్చినటుల తిరిగి ప్రచురింపబడినది.

---

**The Dharma Sadhani Press,**
COCANADA.

*All Kinds of Job work*
*in*
**English & Telugu**
*Promptly and Neatly*
*executed.*

## యోగము.

పరోక్షము: అపరోక్షము.

ధర్మజీవనమునకు తోడ్పడు ఉత్తమ గ్రంథరాజము.

భక్తాగ్రేసరులు.

బ్రహ్మానంద కేశవచంద్రునిచే

విరచితమగు

సుప్రసిద్ధ గ్రంథమునకు

ఆంధ్రీకృతము.

వెల వి. పీ. ఖర్చులతో 5 అణాలు.

వలయువారు:—

ధర్మసాధనీ కార్యస్థానము,
కాకినాడ.
అని వ్రాయవలయును.

## కేసరి—పత్రత్రియము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, ఆ కాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీవ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి దాయకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, విస్ఫోటకము, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. ... 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,
ఎగ్మోర్, మదరాసు.

---

# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**
*Sri Venkatesa Perumal koil Sannithy,*
TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,
శ్రీవెంకటేశ పెరుమాళ్ళ సన్నిధి, తంజావూరు.

30. మకరధ్వజము:—దీనికన్న శ్రేష్టమగు నౌషధ మింకొకటి లేదు. అన్నిరోగములకు వాడవచ్చును. వారము రోజులు ఉపయోగించిన సకల వ్యాధులు తీరును. బలహీనము, తెల్లపచ్చ సెగలు, బహుమూత్రము, బాలింత గుణము, జలుబు, దగ్గు, ఉబ్బసము, బొబ్బలజాడ్యము, అన్నివిధములగు జ్వరములు, నంజులు, కలరా, విరేచనములు, అజీర్ణము, నపుంసకత్వము, తల త్రిప్పుట మొదలగు వాటికి తృప్తికరములగు గుణములిచ్చును. తులము రు. 14 లు. 1 వారమునకు వుపయోగించు ఔషధము 1 రూపాయి. వి. పి. 7 అణాలు ప్రత్యేకము.

31. వసంత కుసుమాకరము:—మధుమేహము, బలహీనము, అతిదాహము, కాళ్లుచేతులు మంటలు, ఆయాసము, తెల్లసెగ, కడుపుశెగ, ఇంద్రియనష్టము మొదలగు నమ్మకమగు ఔషధము. ఇందులో ముత్యము, స్వర్ణము కస్తూరి మొదలగు మేలైన వస్తువులు చేర్చబడియున్నవి. 1 వారమునకు వుపయోగించు ఔషధము 5 రూపాయలు, వి. పి. 7 అణాలు ప్రత్యేకము.

---

### బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 7 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రయమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనె వ్రాసుకొనవలయును.

| లామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౮౯, ఫెర్రిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలు రీతిగా మందులు విక్రయింపబడును. ప్లేగు, కలరా, ఇన్ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)

తంతి విలాసము } డి. దేశికాచార్యులు,
'పండిట్', మదరాసు. } జాయింటు ప్రొప్రయిటర్లు.



## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ „ | „ 40 | „ 24 | „ 16 |
| ¼ „ | „ 24 | „ 16 | „ 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.

**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


V. P. Rs. As.



**To M. R. Ry.**

61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,
Rajahmundry.